వానలు లేక వాడుతున్న పత్తి

- ఆందోళనలో మెట్ట పంటల రైతులు

శాలిగౌరారం : ఆరుగాలం కష్టపడి పంటలు సాగుచేసే అన్నదాతకు అన్నీ కష్టాలే. ఓ వైపు ప్రకృతి వైపరిత్యాలు.. మరోవైపు చీడపీడలు, తెగుళ్లతో నష్టపోక తప్పడంలేదు. పంటలు చేతికందే సమయంలో వర్షాలు కురిసి పంటలు దెబ్బతిని కొన్నేళ్లుగా రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. అయితే ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురవక మెట్ట పంట వేసిన రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

శాలిగౌరారం మండలంలో ఇలా..

వ్యవసాయ శాఖ నివేదిక ప్రకారం శాలిగౌరారం మండలంలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో మొత్తం 44 వేల ఎకరాల్లో రైతులు పంటలను సాగుచేస్తున్నారు. అందులో 23,200 ఎకరాల్లో పత్తి, 19,300 ఎకరాల్లో వరి, 1500 ఎకరాల్లో ఉద్యానవన పంటలను సాగుచేస్తున్నారు. అందులో పత్తి పూర్తిగా వర్షాధార పంట. గత సంవత్సరం అధిక వర్షాల వల్ల పత్తి చేలు దెబ్బతినడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సంవత్సరమైనా లాభాలు వస్తాయేమోనని ఆశించిన రైతులకు కష్టాలు తప్పేలా లేవు. గత సంవత్సరం అధిక వర్షాలు పత్తి పంటను దెబ్బతీస్తే ఈ సంవత్సరం వర్షాలు సరిపడా లేక పత్తిచేలు దెబ్బతింటున్నాయి. ఇప్పటికే పూతదశకు


ఆకారం గ్రామంలో వాడిపోతున్న పత్తిచేను

రావాల్సిన పత్తిచేలు సరిపడా వర్షాలు లేక భూమిలో తేమశాతం పడిపోవడంతో వాడిపోయి కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితి ఎర్ర భూముల్లో అ ధికంగా ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిసాగు చేసిన రైతుల పరిస్థితి కూడా అదేవిధంగా ఉండి. వర్షాలు కురవకపోవడంతో వరి చేలు ఏపుగా ఎదగడంలేదని రైతులు వాపోతున్నారు.

కళ్ల ముందే ఎండుతున్న చేలు

ఎర్రనేలల్లో పత్తిపంటను సాగుచేసిన రైతులు కళ్ల ముందే చేలు వాడిపోయి దెబ్బతింటుంటే తట్టుకోలేకపోతున్నారు. భూమిలో తేమ లేకపోవడంతో చేనుకు ఎరువులు పెట్టలేక, మందులు పిచికారీ చేయలేక అయోమయంలో పడిపోతున్నారు. పంటను కాపాడుకునేందుకు నీటివనరులు లేకపోవడంతో నిత్యం ఆకాశం వైపు చూస్తూ ఉండిపోవడమే తప్ప చేసేదేమి లేక ఆందోళనకు గురవుతున్నారు.

పత్తిచేను వాడిపోయింది



నీటి వసతి లేకపోవడం వల్ల నాకున్న రెండెకరాల్లో పత్తి సాగుచేశా. ఎర్రనేల కావడంతో భూమిలో తేమ లేకపోవడం వల్ల రెండెకరాల పత్తిచేను వాడిపోతోంది. ఇప్పటికే పూతదశకు రావలసిన చేను వర్షాలు లేకపోవడంతో ఎరువులు వేయలేకపోయాం. దీంతో చేను ఎదుగుదల నిలిచిపోయింది. వర్షం కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నాం.

– జవాజి నాగరాజు, రైతు, ఆకారం

రైతులు ఆందోళన చెందవద్దు



వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మెట్ట పంటలు సాగు చేసిన రైతులు ఆందోళనకు గురికావొద్దు. ఈ నెల 6 వరకు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ నివేదికలు వెల్లడిస్తున్నాయి. పత్తి సాగు చేసిన రైతులు వర్షాభావంతో పంటలు వాడిపోతుంటే చేను కాపాడుకునేందుకు న్యూట్రిషన్లు అయిన 19.19.19 గానీ 13.0.45 గానీ లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున పిచికారీ చేసుకోవాలి.

– సౌమ్యశ్రుతి, ఏఓ, శాలిగౌరారం మండలం

అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు

కేతేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు మద్దతుగా వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన 100 మంది నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని పథకాలను తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో మేడిపల్లి భాస్కర్, మడ్డి కృష్ణ, కొండ వెంకన్న, రాచకొండ నాగరాజు, గ్యార రజని, గ్యార రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, గుడివాడ సర్పంచ్ కట్ట శ్రవణ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పార్టీకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

దివ్యాంగుడికి మొబైల్ బహూకరించిన ఎంపీ కోమటిరెడ్డి

నల్లగొండ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నల్లగొండ పట్టణంలోని 31వ వార్డుకు చెందిన కర్నాటి పవన్ కళ్యాణ్ పుట్టుకతోనే కంటి చూపులేక ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. దివ్యాంగుల ఫీచర్స్ కలిగిన మొబైల్‌ను ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ద్వారా శుక్రవారం పవన్ కళ్యాణ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, చింతపల్లి గోపాల్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె నోటీసు


చండూరు : సమ్మె నోటీసు అందిస్తున్న నాయకులు


మునుగోడు : సమ్మె నోటీసు అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు సీడీపీఓ నిర్మలకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెపల్లి సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతోపాటు రిటైర్మెంట్ సమయంలో టీచర్‌కు రూ.10లక్షలు, ఆయాకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10 లోగా సమస్యలు పరిష్కరించకుంటే 11 నుంచి సమ్మె చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నర్సింహ, పోలె సత్యనారాయణ, కె.విజయలక్ష్మి, పాదూరి లక్ష్మి, పకృతాంబ, జ్యోతి, ఇందిరా, రాజేశ్వరి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం ఇవ్వాలి

చండూరు : అంగన్‌వాడీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి అమలు చేయాలని చండూరు మండల సీఐటీయూ కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు తహసీల్దార్‌కు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. కేదారి, నాగమణి, ఆర్.సునీత, జగదీశ్వరి, మంగమ్మ, జ్యోతి, పద్మ, వి సునీత, నిర్మల పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు శుక్రవారం మునుగోడులోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు చాపల శ్రీను సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బండమీది యాదయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్ల శివయ్య, అంగన్‌వాడీ సిబ్బంది పారిజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

నకిరేకల్ : కార్పెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నకిరేకల్ పట్టణ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోపూరి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడిగా తాడోజు నాగార్జునచారి, ప్రధాన కార్యదర్శిగా గడగోజు విశ్వజ్ఞాచారి, కోశాధికారిగా దిగోజు వెంకటాచారి, సంయుక్త కార్యదర్శిగా తుంగతుర్తి నర్సింహాచారి, కార్యవర్గ సభ్యులుగా పగడోజు మహేంద్రచారి, గడగోజు రవీంద్రాచారి, బ్రహ్మాచారి, సతీష్, జలేంద్రచారిలు ఎన్నికయ్యారు.

ఎన్జీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్


దేప మధుకర్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎన్జీ కళాశాల గణితశాస్త్ర అధ్యాపకుడు దేప మధుకర్‌రెడ్డికి ఉత్తర్‌ప్రదేశ్ మొనార్డ్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ మొనార్డ్ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఉమాశంకర్ పర్యవేక్షణలో ఆన్ ఎనలిటికల్ స్టడీ ఆన్ ఫ్యూజి స్టెబిలిటీ ఆఫ్ జనరల్ ఐస్డ్ క్వార్టర్డిక్ ఫంక్షనల్ ఈక్వేషన్ విత్ క్యూబిక్ ఫంక్షనల్ ఈక్వేషన్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. మధుకర్ ఎన్జీ కళాశాలలో 10 సంవత్సరాలుగా అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి

కనగల్: భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, దామెదర్, మహేష్ సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శివదుర్గ ఫౌండేషన్ వితరణ


సరుకులు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామానికి చెందిన పులకరం లింగయ్య కొంత కాలంగా పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యాడు. వారిది పేద కుటుంబం కావడంతో ఆయన చికిత్సకు డబ్బులు అధికంగా ఖర్చు అవుతుండడంతోపాటు ఇంట్లో సామాను కూడా కొనుక్కునే స్థితిలో లేరు. గ్రామానికి చెందిన శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేశం స్పందించి శుక్రవారం లింగయ్యకు బియ్యం, వంట సామగ్రి అందజేసి మానవత్వం చాటుకున్నాడు. కర్నాటి సత్యనారాయణ, దొటి సైదులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

చండూరు : స్థానిక మార్కెట్ యార్డులో సమీకృత మార్కెట్ నిర్మాణానికి కేటాయించిన ఎకరం స్థలాన్ని తహసీల్దార్ ఎ.రవీందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మార్కెట్ యార్డ్‌లో ఇతర నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా సమీకృత మార్కెట్ నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఖాజా మొయినుజుద్దీన్, సర్వేయర్ అనిత తదితరులు ఉన్నారు.

5న ‘చలో హైదరాబాద్’

మర్రిగూడ : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా మోటార్‌సైకిళ్లు అందించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న చేపట్టనున్న ‘చలో హైదరాబాద్’ లేబర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో చలో హైద్రాబాద్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడారు. గ్యార యాదయ్య, బూసరాజు లక్ష్మణ్, పగడాల అంజయ్య, నూకల యాదయ్య, అభిలాష్, యాదమ్మ పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంపొందించాలి


మాట్లాడుతున్న నేతి రఘుపతి

రామగిరి(నల్లగొండ): గణేశ్ నవరాత్రుల్లో భక్తి భావాన్ని పెంపొందించాలని నల్లగొండ నగర గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు నేతి రఘుపతి అన్నారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఓ హోటల్‌లో నల్లగొండ నగర గణేశ్ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆమంచి రాజలింగం, ప్రధాన కార్యదర్శిగా మామిడి శ్రవణ్ కుమార్, కోశాధికారిగా ఆర్కే ప్రదీప్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్‌రెడ్డి, క్రాంతి, శ్రీకాంత్, నర్సింహ, నరేష్, రాంబాబు, బండారు ప్రసాద్, శ్రీదేవి రెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, కాశమ్మ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని నిరసన



నల్లగొండ : కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న జాక్టో ప్రతినిధులు


నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్జీ కళాశాల అధ్యాపకులు

నల్లగొండ : ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షన్ విద్రోహ దినం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట జాక్టో నాయకులు నిరసన తెలియజేశారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భీమయ్య, నరేందర్ రెడ్డి, కె. వీరరాఘవులు, డేవిడ్, రామ్, రమేష్, ప్రసాద్, భానుప్రకాష్, నర్సింహ పాల్గొన్నారు.

చిట్యాల : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ టీఎస్ చిట్యాల మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు శుక్రవారం తహసీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా వనిపాకల జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం దొంతూరి సైదులుగౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సీపీఎస్‌కు వ్యతిరేకంగా భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉపాధ్యాయులు నక్కల విజయసారధి, అశోక్‌రెడ్డి, ఎదుల్ల నాగరాజు, గంపల రవీందర్‌రెడ్డి, రాపోలు శ్రీనివాసులు, ఇమామ్ కరీం పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరసన

రామగిరి(నల్లగొండ): నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎన్జీ కళాశాల ఎదుట అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగుల వేణు, యాదగిరిరెడ్డి, దీపిక, దుర్గా ప్రసాద్, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి,గంజి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన, నవగ్రహ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు రామడుగు రామలింగేశ్వరశర్మ తెలిపారు. శని,ఆదివారాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సోమవారం పూజా కార్యక్రమం పూర్తవుతున్నందున భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నగదు జమచేయడం హర్షణీయం

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రెండు వేలు, అనుబంధ కార్మికుడికి రూ.500 వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమని నార్కట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు మండలంలోని చేనేత కార్మికుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

‘వట్టె జానయ్యపై కేసులు పెట్టడం అన్యాయం’

శాలిగౌరారం: డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యపై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టడం అన్యాయమని మండలంలోని రామాంజాపురం గ్రామానికి చెందిన యాదవ సంఘం ప్రతినిధులు అన్నారు. శుక్రవారం వారు రామాంజాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల ఎదుగుదలను అణిచివేయడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే టికెట్ అడిగినందుకు జానయ్యపై కుట్రపూరితంగా పోలీసులతో అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. వట్టె జానయ్యకు యాదవుల మద్దతు ఉంటుందని, ఆయనపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యాదవ సంఘం ప్రతినిధులు వేల్పుల వెంకన్న, భిక్షం, జటంగి సైదులు, వెంకన్న, కాసాని మల్లయ్య, లింగయ్య, కంబాలపల్లి శ్రీశైలం, సైదులు పాల్గొన్నారు.

విద్యుత్ డీఈకి సన్మానం


డీఈని సన్మానిస్తున్న బీసీ ఉద్యోగులు

నల్లగొండ : నల్లగొండ విద్యుత్ శాఖ డీఈగా బాధ్యతలు స్వీకరించిన సంగెం వెంకటేశ్వర్లును విద్యుత్ శాఖ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వినతి

నల్లగొండ రూరల్ : టీడీపీ నుంచి నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు శుక్రవారం ఆకునూరి సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబునాయుడు రజకులకు అసెంబ్లీ టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారని తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించాలని కోరారు.

సీపీఎం సీనియర్ నాయకుడు మృతి

కేతేపల్లి : మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు లకపాక మీనయ్య(94) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి మీనయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతదేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, జిట్ట నగేష్, మర్రి వెంకటయ్య, నాయకులు సీహెచ్.లూర్దుమారయ్య, కె.శోభన్, ఎ.సుధీర్, నాగయ్య, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ‘మేరీ మాటీ మేరా దేశ్’


కట్టంగూర్ : పరడ హనుమాన్ ఆలయంలో మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు


కేతేపల్లి : ఇనుపాములలో మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

కట్టంగూర్ : నా భూమి నా దేశం (మేరీ మాటీ మేరా దేశ్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పరడ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకునేలా దేశ రాజధానిలో అమృత వాటిక స్మారక స్థూప నిర్మాణానికి ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, పాదూరి వెంకట్‌రెడ్డి, పులకరం శంకర్, కత్తుల హనుమంతు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు ఇంటింటికీ తిరిగి కలశంలో మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ మాట్లాడుతూ సేకరించిన మట్టిని అమరుల స్మారకార్థం ఢిల్లీలో నిర్మించనున్న అమృత వాటికలో కలిపేందుకు పంపిస్తామని తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి,గడ్డం వేణు గోపాల్‌రెడ్డి, పిట్టల వెంకట్ పాల్గొన్నారు.

కనగల్ : మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని జి యడవల్లి రామాలయం స్థలంలో బీజేపీ నాయకులు మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకునే విధంగా దేశ రాజధానిలో స్థూపాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ పిలుపుమేరకు పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామం నుంచి మట్టి సేకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య, కనగల్ మండల బీజేపీ అధ్యక్షుడు పులకరం భిక్షం, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ తిరందాసు కనకయ్య, మండల మాజీ అధ్యక్షుడు చెదురుపల్లి సైదులు గౌడ్, పోలోజు భిక్షమాచారి, నకిరేకంటి యాదయ్య గౌడ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ కొడింగు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.


కనగల్ : మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

దుర్గామాతకు పుష్పాలంకరణ మహోత్సవం


దుర్గామాతకు గంపల్లో పుష్పాలు సమర్పిస్తున్న భక్తులు

చిట్యాల: శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో పుష్పాలంకరణ మహోత్సవం నిర్వహించారు. పెద్దకాపర్తి సర్పంచ్ కందిమళ్ళ రేణుకశిశుపాల్‌రెడ్డి సమకూర్చిన వివిధ రకాల పుష్పాలతో అమ్మవారి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం చేశారు. ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్ట శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, కౌన్సిలర్లు పందిరి గీతా, జమాండ్ల జయమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

కేతేపల్లి : కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు, రైతులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నేత దైద రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చీకటిగూడెం గ్రామంలో ఆయన ఇంటింటికీ పర్యటించి కాంగ్రెస్ పార్టీ హామీలు–ప్రగతికి సోపానాల ప్రచార కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఎండీ.యూసుఫ్‌జానీ, కోట పుల్లయ్య, నకిరెకంటి మంగమ్మ, బయ్య ముత్తయ్య, కోట వెంకన్న, గోపయ్య, గణేష్, ప్రభాకర్, నాగేశ్వరావు, రామకోటయ్య, బలరాములు పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న దైద రవీందర్

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన కందిమళ్ల సువర్ణ, పగిడిమర్రి నర్సింహ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజుయాదవ్ శుక్రవారం పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి, దుర్గారెడ్డి, అశోక్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, అయితగోని జానిగౌడ్, బన్నీ, సింగం సైదులు, పరమేష్, ఆవుల యాదయ్య తదితరులు ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ నాయకుడి కుటుంబానికి..

నల్లగొండ : పట్టణంలోని ప్రకాశం బజార్‌కు చెందిన ఐఎన్‌టీయూసీ నాయకుడు ఏషమళ్ళ కిరణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. కిరణ్‌కుమార్ మృతదేహాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.10వేలను కిరణ్‌కుమార్ కుటుంబానికి అందజేశారు. ఆయన వెంట కత్తుల కోటి, పెరిక వెంకటేశ్వర్లు, అల్లి సుభాష్‌యాదవ్, గోలి రవి, జూలకంటి సైదిరెడ్డి, అఫ్జల్ ఖాన్, ఆసిఫ్, గాలి నాగరాజు, చింతపల్లి గోపాల్, నరసింహ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న ఆర్డీఓ రవి

నల్లగొండ : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని నల్లగొండ ఆర్డీఓ రవి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు నమోదు కోసం శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు సాయంత్రం వరకు ఉండి ఓటు నమోదు, సవరణల కోసం వచ్చే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు తీసుకోవాల్సిన జాగ్రతలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● అమ్మవారికి లక్ష కుంకుమార్చన


సంతోషిమాత ఆలయంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు





శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ఒడిబియ్యం, ఉద్యాపనలు, లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్య నిర్వహణ అధికారి జయరామయ్య, అర్చకులు కూరవాపులి మోహనాచార్యులు, శ్రీకాంతాచార్యులు, సంతోష్, మహేష్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ నల్లగొండ